వేదవతి కెనాల్‌ను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

చేయి తడిపితే.. సక్రమమే..!

- కర్నూలు కార్పొరేషన్‌లో అక్రమాలు
- అవినీతికి అడ్డాగా పట్టణ ప్రణాళిక విభాగం
- ఉన్నతాధికారుల చర్యలు శూన్యం

ఆ విభాగంలో పనులు జరగాలంటే కాళ్లు అరిగేలా తిరిగినా పనులు కావు. కానీ చేయి తడిపితే అక్రమమైనవి కూడా సక్రమంగా మార్చేస్తారు. అదీ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లోని పట్టణ ప్రణాళిక విభాగంలో అక్రమాల పర్వం. ఆ విభాగం అవినీతికి అడ్డాగా మారింది. ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు నగరపాలక సంస్థలోని పట్టణ ప్రణాళిక విభాగం అక్రమాలకు నిలయంగా మారింది. చేయి తడిపితేగాని పనులు జరగని పరిస్థితి ఏర్పడింది. నగరవాసులు పనుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. కానీ చేయి తడిపితే అక్రమాలు కూడా సక్రమంగా మారిపోతున్నాయి. అట్టడుగు స్థాయి సిబ్బంది మొదలు ఆ విభాగంలోని ఉన్నతాధికారుల వరకూ అవినీతి భాగోతంలో భాగస్వాములయ్యారు. కర్నూలు నగరంలో 137 వార్డు సచివాలయాలు ఉన్నాయి. నగరపాలక పరిధిలో నిబంధ నలకు విరుద్ధంగా నిర్మించి నిర్మాణాలే లక్ష్యంగా వారు లంచావతారం ఎత్తారు. క్షేత్రస్థాయిలో వార్డు ప్లానింగ్ కార్యదర్శులను అక్రమ నిర్మాణాల వద్దకు పంపిస్తున్నారు. సమస్యను ఏదోలా సెటిల్ చేసుకోవాలని ఓ ఉన్నతాధికారి వద్దకు వెళ్లాలని సూచించేవారు. నివాస భవనాలకు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకూ, వాణిజ్య సముదాయాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 వరకూ డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఓ డిసిపి, ఆ డిసిపికి సమీప బంధువుగా ఉన్న ఓ ప్లానింగ్ సెక్రటరీ అవినీతికి పాల్పడినట్లు నగరానికి చెందిన ఓ వ్యక్తి ఏకంగా ఆ శాఖలోని ఉన్నతాధికారులకు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లోని పట్టణ ప్రణాళిక విభాగంలోని అక్రమాల బండారం బయటపడింది. అక్రమ వసూళ్ల కోసం ఆ విభాగ ఉన్నతాధికారి సమీప బంధువు నిర్వహిస్తున్న ఓ సంస్థను వేదికగా చేసుకున్నట్లు ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అక్రమార్జన ద్వారా ఆ ఉన్నతాధికారి రూ.3 కోట్లు విలువ చేసే ఇంటిని నిర్మించినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నగర పాలక సంస్థలో గతంలో ఎసిపిగా పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఓ అధికారి సైతం తన కుమారుడి పేరుతో భవన నిర్మాణ అనుమతులు ఇప్పిస్తూ అక్రమాలకు పాల్పడినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో పట్టణ ప్రణాళిక విభాగంలో టిపిఎస్‌గా పని చేసిన ఓ అధికారి తనకు అనుకూలమైన వార్డు ప్లానింగ్ కార్యదర్శి ద్వారా అవినీతికి పాల్పడినట్లు కూడా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో అదే విభాగంలో పని చేసిన మరో టౌన్ ప్లానింగ్ సూపరిం టెండెంట్ సైతం ఆ విభాగంలోని ఓ ఒప్పంద ఉద్యోగి, ఓ కంప్యూటర్ ఆపరేటర్, మరో కిందిస్థాయి సిబ్బంది ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదుదారుడు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరికి క్షేత్రస్థాయిలో ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది సహకరించినట్లు తెలిపారు.

అవినీతిపై విచారణ..

కర్నూలు నగరపాలక పట్టణ ప్రణాళిక విభాగంలో పెద్దఎత్తున అవినీతి జరిగినట్లు ఫిర్యాదులు రావడంతో విచారణకుగాను ప్రభుత్వం ఉన్నతస్థాయి అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందానికి మున్సిపల్ పరిపాలన శాఖ ప్రాంతీయ సంచాలకులు విశ్వనాథ్, పట్టణ ప్రణాళిక ప్రాంతీయ సంచాలకులు సంజీవ్ కుమార్ నేతృత్వం వహిస్తున్నారు. సభ్యులుగా చిత్తూరు, రాయదుర్గం నగరపాలక కమిషనర్లు నరసింహ ప్రసాద్, దివాకర్ రెడ్డి, తిరుపతి డీసీపీ మహాపాత్రో, ఆదోని రెవెన్యూ అధికారి నసీర్ హుస్సేన్, అనంతపురం ఆర్డీవో కార్యాలయ టీపీఏ ఓంకార్లను నియమించారు. ఈ నేపథ్యంలో నగరపాలక కార్యాలయంలో మంగళవారం విచారణను ప్రారంభించారు. నగరపాలకకు చెందిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది, ప్లానింగ్ కార్యదర్శుల్లో భయాందోళన నెలకొంది.

వేదవతి నిర్మాణం కోసం పోరాటం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -ఆలూరు

ఆలూరు ప్రాంత జీవనాడి వేదవతి రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించి, నిర్మాణం చేపట్టేందుకు నియోజకవర్గ రైతులు, ప్రజలు కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పి.హనుమంతు కోరారు. మంగళవారం ఆలూరు ప్రాంతంలో వేదవతి రిజర్వాయర్ కోసం తవ్విన కెనాల్‌ను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేదవతి రిజర్వాయర్ పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శమని విమర్శించారు. రైతుల నుంచి తీసుకున్న భూములకు ఇంతవరకు ఒక్క పైసా కూడా చెల్లించకుండా పనులు చేపట్టడం బాధకరమన్నారు. భూములు కోల్పోయే ప్రతి రైతుకూ భూ సేకరణ చట్టాన్ని అనుసరించి నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని కోరారు. ఒక్క పైసా కూడా చెల్లించకుండా గతంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా వంటెద్దు పోకడతో ప్రవర్తించిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర పోకుండా నిద్రలేచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వెంటనే వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం కోసం ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలని కోరారు. వేదవతి సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం జరిగే రాస్తారోకోలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు బాలకృష్ణ, షాకీర్, ఈరన్న, కృష్ణ, మైనా, విఠల్, పరమేష్ గౌడ్ పాల్గొన్నారు.

కార్యాలయాలు తరలించొద్దు

నిరసన చేపడుతున్న న్యాయవాదులు

- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

- విధులను బహిష్కరించి న్యావాదుల నిరసన - 22వరకు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఎపి లోకాయుక్తలను కర్నూలు నుంచి అమరావతికి తరలించడాన్ని నిరసిస్తూ, కర్నూలులో ఎపి హైకోర్టు బెంచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టుల విధులను బహిష్కరించి కోర్టు ఆవరణలో నిరసన చేపట్టారు. రాయలసీమ న్యాయవాదుల జెఎసి కన్వీనర్, సీనియర్ న్యాయవాది వై.జయరాజు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కర్నూలు నుంచి ఎస్‌హెచ్‌ఆర్‌సి, ఎపి లోకాయుక్తను అమరావతికి తరలించాలని సూత్రప్రాయంగా నిర్ణయించామని హైకోర్టుకు ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తొలి కేబినెట్‌లో అధికారిక చొరవ తీసుకుని కర్నూలులో ఎపిహైకోర్టు బెంచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం ఎపి హైకోర్టు ఏర్పాటు రాయలసీమ ప్రజల న్యాయబద్ధమైన హక్కు అని ఆయన గుర్తు చేశారు. పైగా టిడిపి సంకీర్ణ భాగస్వామ్య పక్షాలైన బిజెపి సనాతన సేనలు రాయలసీమలో ఎపి హైకోర్టు ఏర్పాటుకు బాహాటంగా కట్టుబడి ఉన్నాయని.. మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ డిమాండ్‌కు మద్దతు తెలిపాయి. టిడిపి ఒక్కటే దానిని వ్యతిరేకించి కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఇచ్చేందుకు అంగీకరించిందన్నారు. మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు కూడా రాయలసీమ ప్రాంతాన్ని నిర్లక్ష్యానికి గురిచేయడాన్ని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ప్రజల్లో ఉన్న భయాందోళనను పారద్రోలేందుకు ఎపి సిఎం అధికారిక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎపి హైకోర్టు బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి తక్షణమే అధికారిక చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రాయలసీమ ప్రజలు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని, అన్ని న్యాయవాద సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు తమ మద్దతుతో ఉద్యమానికి సహకరించాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు రవి గువేరా (బార్ కౌన్సిల్ మెంబర్), ఓంకార్, సుబ్బయ్య, చంద్రుడు మాట్లాడారు. ఈనెల 22 వరకు విధుల కోర్టుల బహిష్కరణను కొనసాగించాలని జిల్లా బార్ అసోసియేషన్ నిర్ణయించిందని తెలిపారు.

సమాజంలో స్త్రీ పాత్ర గొప్పది

ఇందిరా గాంధీ, ఝాన్సీ జయంతి వేడుకల్లో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమాజంలో స్త్రీ పాత్ర గొప్పదని న్యాయవాది హేమలత రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని మహిళా దినోత్సవంగా నిర్వహించారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర, అడ్వకేట్ ఎల్. హేమలత రెడ్డి, స్టేట్ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. సంజీవలక్ష్మి, కార్పొరేటర్ పద్మలతరెడ్డి , ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ స్టెల్లా, డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క ఇందిరా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ... గ్రంథాలయాల గురించి వాటి ప్రాధాన్యత గురించి వివరించారు. మహిళల హక్కులు, స్వేచ్ఛ, వారిపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి మాట్లాడారు .స్త్రీ ఉన్నతికి సరియైన చట్టాలు తీసుకుని వచ్చి స్త్రీలు సమాజంలో ఎంతో ఉన్నతికి వచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాజంలో స్త్రీలు విద్యావంతులై సమాజానికి ఒక దిక్సూచిలా మారాలని, అప్పుడే సమ సమాజం ఏర్పాటు కావడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. సమాజంలో స్త్రీల ఉన్నతి కోసం ఉమ్మడి కుటుంబాలు ఉంటే స్త్రీ రక్షణతో అభివృద్ధిలోకి వస్తుందని కొనియాడారు. ఇందిరా గాంధీ,ఝాన్సీ రాణి చూపిన తెగువ,వారి సేవలు కొనియాడుతూ వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమాజంలో స్త్రీ తన కాళ్లపై తను నిలబడి ఉండేలా విద్య ఆరోగ్యం, అందించాలని , స్త్రీ పురుషుడితో సమానురాలన్నారు. అభివృద్ధిలో ఒక అమ్మ పాత్ర పోషిస్తూ సమాజానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారను. మహిళామణులను దుశ్శాలువలతో పూలబొకేలతో సన్మానించారు. అతినా పాఠశాల, సిస్టర్స్ స్టానిస్లా స్కూలు విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

నివాళులర్పిస్తున్న అధికారులు

డిసెంబర్ 10లోపు 5,284 మరుగుదొడ్లు పూర్తి

- 'మనమరుగుదొడ్డి-మన గౌరవం'లో కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డిసెంబర్ 10 లోగా జిల్లాలో మంజూరైన 5284 మరుగుదొడ్లను పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాష వెల్లడించారు. మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ 'మన మరుగుదొడ్డి - మన గౌరవం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వల్ల పర్యావరణం దెబ్బతినడంతోపాటు పరిసరాలు కలుషితమై వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు.ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి ఉపయోగించుకునే విధంగా ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో అన్ని ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మించుకుని, బహిరంగ మలమూత్ర విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు. జిల్లాలో మరో 12,481 మరుగుదొడ్ల నిర్మాణాలకు త్వరలో నిర్మాణాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపుల సర్పంచి శీలమ్మ ,తడకనపల్లి సర్పంచి షేకున్‌బీ, పసుపుల గ్రామ పారిశుధ్య కార్మికులు భాస్కర్, వాణెమ్మ, హేమలత, రాజామణి, భాస్కర్, నాగేశ్వరరావు, ప్రతాప్‌కు శాలువాలు కప్పి సన్మానించారు. జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి ,ఆర్ డబ్ల్యుఎస్ ఎస్‌ఇ నాగేశ్వరరావు, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ , దినకర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎవి రమణయ్య , జిల్లా విద్యాశాఖ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.

సన్మానించి పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ రంజిత్‌బాషు, కమిషనర్ , అధికారులు

బాధితునితో డాక్టర్ సుధాకర్‌రావు, వైదులు

కంటి వైద్యానికి కేరాఫ్‌గా సుశీల నేత్రాలయ

-రాయలసీమ జిల్లాలో నే తొలి గ్లాకోమా వాల్వ్ సర్జరీ

-అంధకారం కాకుండా చూపు కాపాడిన వైద్యులు

-సుశీల నేత్రాలయ సిఇఒ డాక్టర్ సుధాకర్ రావు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాయలసీమ జిల్లాలో కంటి వైద్యానికి కేరాఫ్‌గా సుశీల నేత్రాలయ హాస్పిటల్ నిలుస్తుంది. కంటికి సంబంధించిన అత్యాధునిక వైద్యాన్ని అందిస్తూ ఎంతో మందికి చూపును ఇస్తున్నారు. రాయలసీమ జిల్లాలోనే తొలిసారిగా గ్లాకోమా వాల్వ్‌సర్జరీని సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీ చేసిన డాక్టర్స్ విజయ, డాక్టర్ ఈశ్వర్, డాక్టర్ సావిత్రి సుధాకర్, డాక్టర్ నేహా సుధాకర్, డాక్టర్ నేహా గోష్ లతో సుశీల నేత్రాలయ హాస్పిటల్స్ సిఇఒ డాక్టర్ సుధాకర్‌రావు మంగళవారం హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ తెలిపిన వివరాల ప్రకారం... కంటికి వచ్చే గ్లాకోమా అనే వ్యాధి వల్ల చాలామంది చూపు కోల్పోతున్నారు. అలాంటి సంఘటననే గుంతకల్లుకు చెందిన రిటైర్డ్ అట్టెండర్ గోవిందప్పకు ముందు నుండి కుడి కన్ను కనిపించదు. ఎడమ కన్ను నల్లగా మారిపోయి చూపు మందగించింది. రెండేళ్ల నుంచి ఇబ్బంది పడుతున్నారు. ఆయనకు నల్లగుడ్డు మూసుకుపోవడం వల్ల కార్నియా కాన్సివేటర్ సర్జరీ చేశాం. కాస్త చూపు వచ్చాక అదే కంటికి గ్లాకోమా వచ్చింది.అందుకుగాను ఉన్న చూపును నిలబెట్టాలని ఆయనకు ఉన్న ఒక కన్ను కనిపించకుంటే రెండు కళ్లు అంధకారం అవుతాయని అహ్మద్‌గ్లాకోమా వాల్వ్ అనే పరికరం ఏర్పాటు చేసి డాక్టర్ విజయ ఆధ్వర్యంలో సోమవారం సర్జరీ నిర్వహించాం. ఆయనకు ఉన్న చూపును కోల్పోకుండా కాపాడాం. ఈ సర్జరీని రాయలసీమ జిల్లాలోనే తొలిసారి సుశీల నేత్రాలయలో నిర్వహించడం గర్వకారణం. ప్రస్తుతానికి గోవిందప్ప చూపు బాగుంది ఇంకా మెరుగైన చూపు వస్తుంది. పేషెంట్ గోవిందప్ప మాట్లాడుతూ కంటి సమస్యలతో చాలా ఇబ్బందులు పడ్డాను. ఎక్కడ చూపించినా ప్రయోజనం లేక సుశీల నేత్రాలయంలో జాయిన్ అయ్యాను. డాక్టర్స్ చాలా మంచి వైద్యాన్ని అందించారు. నాకు మంచిగా చూపు ప్రసాదించారు. డాక్టర్స్, సుశీల నేత్రాలయ హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్ బంధువులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మృతిచెందిన ఎనుములు, దూడలు

ప్రజాశక్తి- తుగ్గలి

తుగ్గలి మండలం పగిడిరాయి కొత్తూరులో కుక్కల దాడిలో 6 ఎనుములు, 2 దూడలు మృతి చెందినట్లు రైతులు లక్ష్మి కాంత్ రెడ్డి,బురుజుల నాగరాజు, రామాంజనేయులు తమ ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో భారీగా నష్టం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న పశు వైద్య అధికారి బాలకృష్ణ మంగళవారం పగిడిరాయి గ్రామానికి చేరుకొని మృతి చెందిన ఏనుములును, దూడలను పరిశీలించారు.

భారీ వాహనాల భయం.. భయం...

-నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా రాకపోకలు

-సింగిల్ వే రోడ్డు పై భారీ వాహనాలు

-ప్రమాదాలకు దారితీస్తున్న వైనం-పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

అది మారుమూల గ్రామాలకు సామాన్య వాహనాల రాకపోకలకు వేసిన రోడ్డు.. సామాన్య వాహనాలు ప్రయాణించడానికి వీలుగా తగిన సామర్థ్యంతో వేసిన రోడ్డు అది. అందుకు విరుద్ధంగా కొంతమంది తమ స్వార్థం కోసం సామర్థ్యానికి మించి భారీ వాహనాలను ఆ దారిలో నడపడం ఒకెత్తయితే దురుసుగా నడపడం, అత్యంత ప్రమాదకరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఆ దారిలో వెళ్లే సాధారణ వాహనదారులు భారీ వాహనాలు ఎదురైనప్పుడు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని భయం భయంగా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న దుస్థితి ఉల్చాల కర్నూలు రోడ్డులో కనిపిస్తోంది. కర్నూలు నుంచి ఉల్చాలకు వెళ్లేందుకు ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో సింగిల్ వే రోడ్డును నిర్మించారు. ఇందులో గ్రామాల నుంచి ప్రజల రాకపోకలను సాగించేందుకు సాధారణ వాహనాలు ప్రయాణించేందుకు వీలుగా ఈ రోడ్డును వేశారు. ఇటీవల సి.బెలగల్ మండలంలో ఈర్లదిన్నెతో పాటు పలు ఇసుక రీచులను ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేసింది. ఈ ఇసుకను తరలించడానికి వీలుగా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలను సైతం మైనింగ్, రవాణా శాఖలు సూచించాయి. ప్రభుత్వ సూచనలను అనుసరించి సి.బెలగల్ మండల పరిధిలో ఉన్న ఈర్లదిన్నె ఇసుక రీచ్‌కు మునగాలపాడు, నిజ్జూరు, సింగవరం, ఆర్ కొంతలపాడు, సుంకేసుల మీదుగా ఈర్లదిన్నెకు ఈ ఇసుకలోడు భారీ వాహనాలు ఇసుకను తరలించాల్సి ఉంది. తమ స్వార్థం కోసం పది కిలోమీటర్ల దూరం ప్రయాణం తగ్గుతుందన్న కారణంతో నిబంధనలకు విరుద్ధంగా ఉల్చాల మీదుగా కర్నూలుకు ఇసుకను తరలిస్తున్నారు. సామర్థ్యానికి మించి సింగిల్ వే రోడ్డులో భారీ వాహనాలు రాకపోకలు సాగించడం వల్ల పది కాలాలపాటు మన్నిక రావలసిన రోడ్డు కాస్త అత్యంత తక్కువ సమయంలోనే క్షీణిస్తోంది. భారీ వాహనాల రాకపోకలు కూడా అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఒక వాహనం ఎదురుగా వస్తే దాన్ని దాటడం వాహనదారులకు కష్టంగా మారుతుంది. ఇటీవల ఉల్చాల దగ్గర రేమటకు చెందిన ఓ యువకుడు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో సదరు యువకుడికి తృటిలో ప్రమాదం తప్పి గాయాలతో బయటపడ్డాడు.. దీనిపై గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గతంలో భారీ వాహనాలను నిలిపివేయాలని వాహనాలను గ్రామ ప్రజలు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ దారిలో ఇసుక లారీలు, టిప్పర్లు మాత్రమే కాకుండా 6వే లైన్ రోడ్డు నిర్మాణ పనుల కోసం ఎర్రమట్టిని తరలించే టిప్పర్లు కూడా ఇదే దారిలోనే ప్రయాణిస్తుండడంతో వీటి సంఖ్య భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళన గ్రామ ప్రజలను వెంటాడుతోంది. ఇప్పటికే ఈ సమస్యపై గ్రామ ప్రజలు జిల్లా ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడం పట్ల తీవ్రఅసంతీప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అతి కష్టం మీద ఉల్చాల రోడ్డులో క్రాస్ అవుతున్న వాహనాలు

అధికారులు స్పందించాలి

-విద్యాసాగర్ ఉల్చాల గ్రామ సర్పంచి

గ్రామం రోడ్డులో భారీ వాహనాలు అధిక లోడులతో ప్రయాణిస్తున్నాయి. వీటి వల్ల సామాన్య వాహనాలకు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని వాహనాల రాకపోకలను నిలిపివేయాలి.

ప్రజల ప్రాణాలతో చెలగాటమే

-రాఘవేంద్ర డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

రోడ్డుసామర్థ్యానికిమించి భారీ వాహనాలు గ్రామ రోడ్డు గుండా ప్రయాణిస్తున్నాయి. తద్వారా రోడ్డు త్వరగా క్షీణిస్తోంది. గ్రామ ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదిప్రజల ప్రాణాలతో చెలగాటమే అవుతుంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి.

కొనసాగుతున్న ఇంటర్ కాలేజీ పోటీలు

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

క్లస్టర్ వర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటర్ కాలేజీ పోటీలను మంగళవారం రెండో రోజు కూడా కొనసాగాయి. స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన పోటీల ప్రారంభోత్సవానికి వైస్ ఛాన్సలర్ డివిఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ కట్ట వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ ఇందిరా శాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వివరాలను కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా శాంతి ప్రకటించారు.విద్యార్థుల విభాగంలో చదరంగం (పురుషులు) ప్రథమ స్థానం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), ద్వితీయ స్థానం సిల్వర్ జూబ్లీ కళాశాలచదరంగం (మహిళలు) ప్రథమ స్థానం, కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానం,. సిల్వర్ జూబ్లీ కళాశాల తృతీయ స్థానం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) నిలిచాయన్నారు.క్రికెట్ (పురుషులు)ప్రథమ స్థానం సిల్వర్ జూబ్లీ కళాశాల డిగ్రీ కళాశాల పురుషులు, ద్వితీయ స్థానంఅధ్యాపకుల క్రికెట్ (పురుషులు) ప్రథమ స్థానం సిల్వర్ జూబ్లీ కళాశాల, ద్వితీయ స్థానం కెవిఆర్. మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకుల చదరంగం (మహిళలు) ప్రథమ స్థానం: యం. పద్మావతి, కెవిఆర్ కళాశాల, ద్వితీయ స్థానం పి. స్రవంతి కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల నిలిచాయన్నారు


క్లాప్ మిత్రలను సన్మానిస్తున్న ఎంపిడిఒ

మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-మద్దికేర

మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎంపిడిఒ కొండయ్య తెలిపారు. మంగళవారం పురుషులు గ్రామపంచాయతీలో ఘనంగా ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ మలమూత్ర విసర్జన వల్ల అపరిశుభ్రత ఏర్పడి రోగాలు బారిన పడతారని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకొని, మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని, పరిశుభ్రతను పాటించాలని కోరారు. అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచుల అధ్యక్షతన క్లాప్ మిత్రలకు సన్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఆఒఆర్‌డి మద్దిలేటి స్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ మయాన్సింగ్, పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

ప్రజాశక్తి - వెల్దుర్తి : వెల్దుర్తి లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ సువాసీనమ్మ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జనల వల్ల అపరిశుభ్రత కలిగి రోగాల బారిన పడతారన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించి మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని పరిశుభ్రతను పాటించాలని అన్నారు. విస్తరనా అధికారి రవి కిషోర్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి మునయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సి బెళగల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు , సిబ్బంది

వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

ప్రజాశక్తి-సి బెళగల్

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని ఎంపిడిఒ రాణెమ్మ మండల ప్రజలకు, మహిళలకు సూచించారు. మంగళవారం సి. బెళగల్ లో సిబ్బంది సమక్షంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో ఆరుబయట బహిర్భూమితో జరిగే నష్టాలు, కష్టాలు గురించి వివరించారు. అనారోగ్య సమస్యలు వంటివి కొనితెచ్చుకోరాదని వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, ఉపాధి ఎపిఒ రామన్న, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : ఎస్పీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ బిందు మాధవ్

ప్రజలు సైబర్ నేరాల్లో బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ బిందు మాధవ్ సూచించారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ వి.శ్రీనివాసులు, రూరల్ సిఐ విక్రమ్ సింహ, గోనేగండ్ల సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో ఓం శాంతి సర్కిల్‌లో ఎస్పీ బిందు మాధవ్ నేతృత్వంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా ఓం శాంతి సర్కిల్ మీదుగా విద్యార్థులతో భారీగా సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సోమప్ప సర్కిల్‌లో జరిగిన సదస్సులో ఎస్పీ మాట్లాడారు. సైబర్ నేరాల్లో ఎక్కువ మంది ఉన్నారని, ఒక్క రోజులో రూ.కోట్లు దండుకొన్న సంగతి తెలిసిందని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కరోజే సుమారు రూ.3 కోట్లు ప్రజలు పోగొట్టుకున్నారని చెప్పారు. ఎవరైనా ఫోన్ చేసి మోసపూరిత మాటలు చెబితే నమ్మి మోస పోవద్దని సూచించారు. డిజిటల్ కొరియర్, నిషేధించిన మత్తు పదార్థాలు, డ్రగ్స్, బాంబులు మీ పేరు మీద వచ్చాయని, విచారణ చేస్తామని.. మీరు డబ్బులు ఇస్తే మీ కొరియర్ కాదని విచారణ చేస్తామని సైబర్ నేరాళ్లు బెదిరింపులకు పాల్పడతారని తెలిపారు. 'మీరు ఇచ్చిన డబ్బులకు రెండింతలు ఇస్తామని ఫోన్ వస్తే వెంటనే 1930 నెంబరుకు ఫోన్ చేయాలని చెప్పారు. ఎవరికీ ఒటిపి చెప్పవద్దని, డిజిటల్ అరెస్టులు ప్రపంచంలో ఎక్కడా లేవని, డిజిటల్ అరెస్టులు పోలీసులు చేయరని తెలిపారు. పట్టణ ఎస్ఐ డాక్టర్ నాయక్, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు వినతి

- మంత్రి ఫరూక్‌కు కోరిన ఎమ్మెల్యే బివి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఫరూక్‌కు బివి ద్వారా వినతి ఇస్తున్న న్యాయవాదులు

ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎమ్‌డి.ఫరూక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయ నాగేశ్వర రెడ్డి కోరారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ పేషీ కార్యాలయంలో ఎమ్మిగనూరు న్యాయవాదుల సంఘం ప్రతినిధులతో కలిసి మంత్రి ఫరూక్‌ను ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి కలిశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు అవసరం, ఆవశ్యకతలపై న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మంత్రికి వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుపై వీలైనంత త్వరగా కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డికి, న్యాయవాదుల సంఘం ప్రతినిధులకు మంత్రి హామీ ఇచ్చారు. న్యాయవాదులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం.కె.గురురాజారావు, రషీద్, నర్సిరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

ఝాన్సీ, ఇందిరా జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కౌతాళం

నివాళులర్పిస్తున్న సిబ్బంది

పట్టణంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మంగళవారం వీరి చిత్రపటాలకు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష మాట్లాడారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థినులు ఇలాంటి గొప్ప వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో సమాజ నిర్మాణంలో ముందడుగు వేయాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా మేధావుల జీవిత చరిత్రల పుస్తకాలను చదవాలని తెలిపారు. ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానమని చెప్పారు. పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, పర్యవేక్షకులు భీమేష్, రాజు, జయలక్ష్మి, ముంతాజ్, శిరీష, ఖాజా పీర్, శ్రీను పాల్గొన్నారు.

రిసెప్షన్‌లో 'జబర్దస్త్' సభ్యుల సందడి

ప్రజాశక్తి - మంత్రాలయం

సర్పంచి తెల్లబండ్ల భీమయ్య కుమార్తె వైష్ణవి, ఆంజనేయులు రిసెప్షన్ వేడుకలో జబర్దస్త్ సభ్యులు సందడి చేశారు. మంగళవారం స్థానిక టిటిడి కల్యాణ మండపంలో జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో తమ ఆట, పాటలు, జోక్స్‌తో రిసెప్షన్‌కు వచ్చిన వారితో నవ్వుల పూయించారు. నూతన వధువు వైష్ణవి తండ్రి భీమయ్య, చిన్నాన్న ప్రాణేష్ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి వచ్చిన గడ్డం నవీన్, చిట్టిబాబు, మోహన్ తదితరులు రాఘవేంద్రస్వామిని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.



రిసెప్షన్‌లో పాల్గొన్న ప్రదీప్‌రెడ్డి

డిసెంబర్ 31లోపు రీసర్వే అర్జీల పరిష్కారం

- 'పది'లో ఏ విద్యార్థీ ఫెయిల్ కాకూడదు - కలెక్టర్ రంజిత్ బాష

ప్రజాశక్తి - ఆదోని

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాష

రీసర్వే అర్జీలను డిసెంబర్ 31లోపు పరిష్కరించాలని కలెక్టర్ పి.రంజిత్ బాష రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆదోని పట్టణంలోని విమల రీజెన్సీలో ఆదోని డివిజన్‌లోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో రీ సర్వేకు సంబంధించి గ్రామసభలు అన్నీ పూర్తయ్యాయని తెలిపారు. ఆదోని డివిజన్‌లో 7,482 అర్జీలు వచ్చాయన్నారు. వీటిని ఎస్ఒపి ప్రకారం డిసెంబర్ 31లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్లు గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించుకొని ఒక రోజు ముందు నోటీసులు ఇచ్చి, గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీల్లో మ్యూటేషన్ కేసులుంటే దగ్గర ఉండి వారితో దరఖాస్తు పెట్టించి వాటిని పరిష్కరించాలని తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌లో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. చాలా రోజుల నుంచి తిరిగినా పరిష్కారం కాలేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అర్జీలు వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలపై తహశీల్దార్ల నుంచి నివేదికలు తెప్పించుకోవాలని డిఆర్ఒను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులకు సంబంధించి క్యాస్ట్ వెరిఫికేషన్ రిపోర్ట్ అడుగుతున్న సందర్భంలో వారంలోపు వెరిఫై చేసి రిపోర్టును పంపాలని సూచించారు. డివిజన్‌లో సిసిఆర్‌సి కార్డులు ఇవ్వడంలో 81.51 శాతం మాత్రమే సాధించారని, వంద శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెద్దకడబూరు, నందవరం, గోనెగండ్ల మండలాలు 70 శాతం పురోగతి సాధించాయని, గోనెగండ్ల మండలం ప్రతి అంశంలోను వెనుకబడి ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దకడబూరు మండలం అతి తక్కువ పురోగతి సాధించినందున ఎఒ షోకాజ్ నోటీసు ఇవ్వాలని జెడిఎను ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్‌కు సంబంధించి ఫీల్డ్ లెవెల్‌లో వెరిఫై చేసి సర్టిఫై చేయాలని ఎంపిడిఒలను ఆదేశించారు. డివిజన్‌లో ఆయిల్ పామ్ లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందుకనుగుణంగా సమావేశాలను నిర్వహించి, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు సూచించారు. పెద్దపెద్ద గోతులు, యాక్సిడెంట్లు ఎక్కువ అవుతున్న ప్రదేశాల్లో ముందుగా గుంతలను పూడ్చి వేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. కోడుమూరు నుంచి దేవనకొండ వరకు కొంత పూడ్చారని, బిల్లేకల్లు వద్ద పెద్ద గుంత ఉందని, పూడ్చివేయాలని తెలిపారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఏ విద్యార్థీ ఫెయిల్ కాకూడదని చెప్పారు. పాస్ కాలేని వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. జెసి డాక్టర్ బి.నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఒ వెంకట నారాయణమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ప్రమోషన్లు కల్పించండి

అంగన్వాడీలకు ప్రమోషన్లు కల్పించాలని కలెక్టర్‌ను, పీడీ వెంకట లక్ష్మిని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, సిఐటియు ఆదోని అధ్యక్షులు తిప్పన కోరారు. సెంటర్‌కు నిత్యావసర సరుకులు డైరెక్ట్‌గా వచ్చేటట్లు చూడాలని తెలిపారు. యూనియన్ జిల్లా నాయకులు వరలక్ష్మి, గోవర్ధనమ్మ, కాంతమ్మ ఉన్నారు.

మెరుగైన సేవలందించాలి

- ఆర్‌డిఒ భరత్ నాయక్

- సివిల్ సప్లయి గోడౌన్, ప్రభుత్వాస్పత్రి తనిఖీ

ప్రజాశక్తి - ఆలూరు

ప్రభుత్వాస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని, గోడౌన్ నుంచి సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్ వైద్యులకు, రెవెన్యూ అధికారులకు తెలిపారు. మంగళవారం ఆలూరు ప్రభుత్వాస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో కొత్త భవనం నిర్మించి ఏడాది గడచినా ఇంతవరకు ప్రారంభానికి నోచుకోవడం లేదని రోగులు ఆర్‌డిఒ దృష్టికి తీసుకొచ్చారు. ఆస్పత్రి ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. అలాగే ఆలూరు సివిల్ సప్లయి గోడౌన్‌ను ఆర్‌డిఒ తనిఖీ చేశారు. బియ్యం నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రతి నెలా 1 నాటికి స్కూల్, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలకు, రేషన్ షాపులకు బియ్యం సరఫరా పూర్తి చేయాలన్నారు. తహశీల్దార్ గోవింద్ సింగ్, డిటి విజయ్ కుమార్, ఆర్ఐ బసవన్న గౌడ్, విఆర్ఒ రవి కుమార్, మహేంద్ర పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

'లోకాయుక్త తరలింపును ఆపాలి'

ప్రజాశక్తి - ఆదోని

ఎస్‌హెచ్‌ఆర్‌సి, ఎపి లోకాయుక్తను కర్నూలు నుంచి అమరావతికి తరలించవద్దని ఆదోని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్‌కె.సుందర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ కోరారు. మంగళవారం ఆదోని అడ్వకేట్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కర్నూలులో ఎపి హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చించి ప్రారంభించాలని కోరారు. ఎస్‌హెచ్‌ఆర్‌సి, ఎపి లోకాయుక్త తరలింపు సమంజసం కాదని తెలిపారు. జనరల్ సెక్రటరీ సురేంద్ర, సెక్రటరీ మల్లికార్జున, ఎస్‌హెచ్‌ఆర్‌సి, ఎపి లోకాయుక్త తరలింపునకు నిరసనగా ఈనెల 19 నుంచి 22 వరకు న్యాయవాదులు విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ట్రెజరర్ లతీఫ్, స్పోర్ట్స్ సెక్రటరీ కలందర్, సునీత రెడ్డి, విరుపాక్షి రెడ్డి, వైఆర్.మల్లికార్జున, శ్రీధర్ రెడ్డి, దేశాయ్, జిసి.రంగన్న, తాయన్న, నగరూర్ రామాంజనేయులు, సాయికుమార్, రవికృష్ణ, రామలింగ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

నష్టపరిహారం జమ చేయాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - ఆస్పరి

పెండింగ్‌లో ఉన్న గతేడాది ఖరీఫ్ పంట నష్టపరిహారాన్ని వెంటనే రైతుల అకౌంట్లకు జమ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి అధ్యక్షతన మండల వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2023లో తీవ్ర కరువు వల్ల రైతులు నష్టపోయారని, ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిందని తెలిపారు. 2024 జూన్ నెలలో రైతుల అకౌంట్లకు డబ్బులు జమ చేశారని చెప్పారు. మండలంలో 1,829 మంది రైతుల పేర్లు, అకౌంట్ నెంబర్లు వ్యవసాయ అధికారులు తప్పుగా పంపించడంతో రూ.3.20 కోట్ల వరకు రైతుల అకౌంట్లలో జమ కాలేదని వాపోయారు. వ్యవసాయ అధికారులు మాత్రం 'మేము సరిచేసి జిల్లా వ్యవసాయ అధికారులకు పంపించామ'ని చెబుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు రైతులకు జమ కాలేదన్నారు. అనంతరం ఎఒ నరేంద్ర కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, రైతుసంఘం నాయకులు చిన్న ఈరన్న, రంగస్వామి పాల్గొన్నారు.

ఎఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'ఉపాధి' నిర్వీర్యానికి ప్రభుత్వాల కుట్ర

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పేదలను ఆదుకొనే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని వ్యకాస రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం పెద్దకడబూరులో వ్యకాస జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ అధ్యక్షత వహించారు. ముందుగా వ్యకాస జెండాను ఆవిష్కరించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రతేడాది జిల్లా పశ్చిమ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. పనులు కల్పించి వలసలు నివారించాల్సిన ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. వలసలు వెళ్లి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా పశ్చిమ ప్రాంత అభివృద్ధి గురించి ఎక్కడా మాట్లాడడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని చెప్పుకునే కూటమి ప్రభుత్వం దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. పేదలకు నష్టం చేసే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ చట్టం తీసుకురావాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శులు లింగన్న, బాలకృష్ణ, ఉపాధ్యక్షులు తిక్కన్న, రామాంజనేయులు, నాయకులు పరమేష్, హనుమంతు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

రైల్వే విశ్రాంత ఉద్యోగిపై పరువు నష్టం దావా : అడ్వకేట్ చంద్రయ్య

ప్రజాశక్తి - ఆదోని

విశ్రాంత రైల్వే టికెట్ కలెక్టర్ బసాపురం నాగరాజుపై పరువు నష్టం దావా వేస్తున్నామని అడ్వకేట్, బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ చంద్రయ్య తెలిపారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరాధారాలతో ఎపి స్టేట్ బార్ కౌన్సిల్‌లో తనపై ఫిర్యాదు చేసి పరువుకు భంగం కలిగేలా లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. తనకు వ్యతిరేకంగా ఆగస్టు 18, 23న ఎపి బార్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేశారన్నారు. విచారించిన బార్ కౌన్సిల్ ఈనెల 11న ఫిర్యాదుకు వ్యతిరేకంగా తుది తీర్పు వెల్లడించిందని తెలిపారు. సమాజంలో మర్యాదతో జీవిస్తున్న తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మానసిక ఆందోళనకు గురి చేశారని ఆవేదన చెందారు. పరువుకు భంగం కలిగించిన బసాపురం నాగరాజుపై రూ.కోటి పరువు నష్టం దావా కోర్టులో వేస్తున్నామని తెలిపారు.

In the Court of the 2nd Additional District Judge:: Adoni
A.S No. 8/2024

Between:-
Y.M Venkatesh. ...Appellant
Vs
P.Ratna & others. ...Respondents
To the Respondents No :: 2 to 5
Respondent No 2. Smt Indira
W/o Late P.Lakshminarayana Reddy,
Respondent No 3. Surekha
D/o late P.Lakshminarayana Reddy
Respondent No 4. Saritha
D/o P.Lakshminarayana Reddy,
Respondent No 5. Krishna
S/o P.Lakshminarayana Reddy
Respondents No 2 to 5 are R/o H.No 21/65, SKD Colony, 2nd Road Adoni

The above named appellant filed the above appeal against the Judgment in O.S 174/2017 on the file of Pri J.C.J Adoni. The above appeal is posted to 27.11.2024 at 10.30A.M. for your appearance and you can appear before the above said court either in person or through Advocate otherwise the matter will be decided exparte.

M. Sreedhar Reddy,
M. Satyasri ,
Advocates for Appellant
Adoni
Phone No 9441263921

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు : కర్నూలు
I.A. No.74/2024 in A.S. No. /2024
V.Sivashankar. ...Petitioner/Appellant
V/s
P.Sivaiah and 2 Others. ...Respondents
Notice to Respondent 1 & 2
R1) P.Sivaiah S/o Pedda Kesalu,
Aged About 56 years, Hindu,
R/o Sadiq Nagar, Nandyal.
R2) P.Chandra Sekhar
S/o Gurrappa, Aged About 53 years,
R/o H.No.39/1, Byrmal Street, Nandyal.

పైన తెలిపిన అర్జీదారులు పై అప్పీలును నిర్ణత వ్యవధిలో అప్పీలు చేయలేనందు, అందుకు అయిన ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పైన తెల్పిన అర్జీ I.A. No.74/2024 దాఖలు చేసియున్నాడు. అ అర్జీలో రెస్పాండెంట్సు 1&2 అయిన మీరు కోర్టు ద్వారా వచ్చిన నోటీసులు తీసుకొకుండా దాట వేస్తున్నారు. రెస్పాండెంట్స్ 1&2 అయిన మీకు కావున ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా పై కేసు 22-11-2024 తారీకు వాయిదా ఉన్నది. మీరు ఆదినము అనగా 22-11-2024 తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గాని కోర్టు నందు హాజరు కావలెను. లేని యెడల పై అర్జీ మీ పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

K.Lokeswara Reddy
Advocate for Petitioner

IN THE COURT OF THE HON'BLE II ADDL.DISTRICT JUDGE AT :: SANGAREDDY
IA NO. 301 OF 2022
IN
O.S.No. 186 OF 2017
Between:-
Smt.Hanisanpally Nirmal.
...Petitioner / Plaintiff.
A N D
Sri.Chinnagari Ravinder Reddy &others.
...Respondents / Defendants.
1. Sri.Nayakanti Bhasker Reddy S/o. N.Ramakrishna Reddy, Age: 61 years, Occ: Agriculture, R/o.Mudumalla Village, Pollakallu Mandal, Kurnool District.AP. R-56.

WHERE AS the Petitioner / Plaintiff has filed above Petition in IA No.301 of 2022 to implead you (mentioned the above) as the defendants in the above suit in OS No.186 of 2017, which is pending before the Hon'ble II Addl. District Judge, at Sangareddy, Telangana. The said Petition is posted on dated:29-11-2024 for your appearance. You are hereby required to appear in the Court on that day at 10.30 A.M. either in person or Pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
M. ANTHAIAH,
Advocate,
Sangareddy Town &District.
Cell: 9032815639 / 9490184879.

కర్నూలు విఆర్‌కు ఆలూరు ఎస్ఐ

ప్రజాశక్తి - ఆలూరు



ఆలూరు ఎస్ఐ సి.వెంకట నరసింహులు కర్నూలు విఆర్ (వేకెన్సీ రిజర్వ్‌డ్)కు బదిలీ అయ్యారు. మంగళవారం రాయలసీమ డిఐజి కోయ ప్రవీణ్ ఆదేశాలతో ఎస్ఐ సి.వెంకటనరసింహులును కర్నూలు విఆర్‌కు, సత్యసాయి జిల్లా విఆర్‌లో ఉన్న దిలీప్ కుమార్‌ను ఆలూరు ఎస్ఐగా బదిలి చేశారు. ఆలూరు ఎస్ఐ విధుల పట్ల అలసత్వం, అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు పలు ఆరోపణలు రావడంతో ఆయనపై వేటు వేసినట్లు సమాచారం. సత్యసాయి జిల్లా నుంచి ఆలూరు ఎస్ఐగా దిలీప్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపడుతున్నట్లు తెలిసింది.

నిధులు మింగేశారు : సిపిఎం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ఎరిగేరి గ్రామంలో గత వైసిపి ప్రభుత్వంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇళ్లు కట్టడానికి కాంట్రాక్టర్లకు అప్పగిస్తే ఇళ్లు కట్టకుండా మింగేశారని సిపిఎం సీనియర్ నాయకులు కె.మల్లయ్య విమర్శించారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో జగనన్న కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎరిగేరి గ్రామానికి మొత్తం 239 ఇళ్లు జగనన్న కాలనీలో మంజూరయ్యారని తెలిపారు. 73 ఇళ్లు కట్టినట్లు, ఒక్కో ఇంటికి రూ.1.50 లక్షలు మొత్తం రూ.11 కోట్లు కాంట్రాక్టర్ మింగేశారని మండిపడ్డారు. ఇళ్లన్నీ బేస్‌మట్టం వరకే ఉన్నాయని, ఆరు ఇళ్లు మాత్రమే లెంటల్ వరకు చేరాయని తెలిపారు. ఒక్క ఇల్లు కూడా టాప్ వేసినట్లు ఎక్కడా లేదన్నారు. కాంట్రాక్టర్ మొత్తం టాప్ వేసినట్లు రూ.73 ఇళ్లకు బిల్లు చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం, నియోజకవర్గ నాయకులు దృష్టి పెట్టి జగనన్న కాలనీలో ఎవరెవరు ఎంత తిన్నారనేది లెక్క తేల్చి అందరిపై కేసులు బనాయిస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇళ్లు పూర్తి

- హౌసింగ్ పీడీ చిరంజీవి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగిరెడ్డి సమక్షంలో అమెనిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాతో ఎమ్మిగనూరు పట్టణంలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలపై చర్చించారు. త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. హౌసింగ్ డిఇఇ ప్రసాద్, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

'వరి'కి గిట్టుబాటు ధర కల్పించాలి

- సిపిఎం నాయకులు దేవపుత్ర

ప్రజాశక్తి - నందవరం

రైతులు పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం నాయకులు దేవపుత్ర కోరారు. నాగలదిన్నె గ్రామంలో వరి పంట పండించిన రైతుల దగ్గరకు మంగళవారం వెళ్లి పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వరి పండించిన రైతును ఆదుకోవాలని కోరారు. ఈఏడాది అకాల వర్షం వల్ల చేతికి వచ్చిన పంట నేలకొరిగి రైతులు నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం వరి క్వింటా రూ.2 వేల నుంచి రూ.2,200 వరకు ధర ఉందని చెప్పారు. గతేడాది క్వింటా వరి రూ.3,400 వరకు ధర పలికింది తెలిపారు. ప్రభుత్వాలు పత్తి, మిరప, జొన్న పంటలకు మాత్రమే నష్టపరిహారం ఇస్తున్నాయని, వరి పంటకు నష్టపరిహారాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని చెప్పారు. వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న నాయకులు

ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి పెట్టాం

- రైతు నారాయణ, కైరవాడి

ఎకరా వరి పంట పండించడానికి రూ.40 వేలు పెట్టుబడి పెట్టాం. ప్రస్తుతం వరి ధర పడిపోవడం వల్ల నష్టం వచ్చింది. పండించిన పంటను ఇంటిలో ఉంచుకోలేక, అప్పుల భారంతో తక్కువ ధరకే అమ్మాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించి మమ్మల్ని ఆదుకోవాలి.

అకాల వర్షంతో పంట నష్టం

- రైతు కృష్ణ, గురుజాల

కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షం వల్ల వరి పంట నాశనం అయింది. 5 ఎకరాల్లో అప్పులు చేసి వరి పంట సాగు చేశాం. పంట కోసే సమయానికి వర్షం రావడంతో పైరు మొత్తం నేలవాలింది. పంట నేలపైన రాలిపోయింది. కొద్ది పంట మొలకలు వచ్చింది. వచ్చిన కొద్ది పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం వరి పంటకు గిట్టబాటు ధర కల్పించాలి.

వ్యసనాలకు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - ఆదోని

వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆదోని టూ టౌన్ సిఐ సూర్య మోహన్ రావు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఆలూరు రోడ్డులో ఉన్న వింధ్యశ్రీ స్కూల్‌లో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ విలువైందని, సరైన మార్గంలో పయనిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ బాగా చదువుకోవాలన్నారు. అవగాహన లోపం వల్ల చాలామంది సైబర్ క్రైమ్‌కు గురవుతున్నారని తెలిపారు. ఇళ్లల్లో చదువు లేని వారికి తెలపాలని సూచించారు. రోడ్డులో ప్రయాణించేటప్పుడు కుడి, ఎడమ పాటిస్తూ.. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చదివే వయస్సులోనే భవిష్యత్తు గురించి మంచి ప్రణాళిక కలిగి ఉండాలన్నారు. విజయాలు సాధించిన వారి జీవితాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, ఆ దిశగా కృషి చేయాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు. పోలీసులమని, బ్యాంకు అధికారులమని 'ఒటిపి' చెప్పాలని సైబర్ క్రైమ్ జరుగుతుందని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ కె.జ్యోతి, ప్రధానోపాధ్యాయులు పిఎస్.నాగేంద్ర, ఉపాధ్యాయులు ప్రతాప్, నిత్యానంద్, లలిత శివజ్యోతి, నరసింహులు పాల్గొన్నారు.

బెల్లం విక్రయిస్తే చర్యలు

- ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ సైదుల్

ప్రజాశక్తి - ఆదోని

నాటుసారా తయారీదారులకు నల్ల, తెల్లబెల్లం విక్రయిస్తే చర్యలు తప్పవని బెల్లం ట్రేడర్స్‌కు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ సైదుల్ హెచ్చరించారు. మంగళవారం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆదోనిలోని బెల్లం ట్రేడర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 3 కిలోల కంటే ఎక్కువ బెల్లం విక్రయించరాదన్నారు. నాటుసారా తయారీదారులు బెల్లాన్ని వాడుతున్నట్లు తెలుస్తోందన్నారు. నాటుసారాను సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. వ్యాపారులు బెల్లం దిగుమతి, విక్రయాల రికార్డులు నెలకోసారి కార్యాలయంలో తనిఖీ చేయించుకోవాలని చెప్పారు. ఎక్సైజ్ అధికారుల సూచనలు పాటించకుండా అక్రమంగా విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హంపయ్య మాట్లాడారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్యారమ్స్, బీచ్ వాలీబాల్ పోటీలకు తమ పాఠశాల నుంచి ఎన్నికైనట్లు చెప్పారు. సోమవారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి క్యారమ్స్, బీచ్ వాలీబాల్ పోటీల్లో 8 మంది విద్యార్థులు ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్-14 విభాగంలో కావ్యశ్రీ, భీమేశ్వరి, రాకేష్, వీరేష్, అండర్-17 విభాగంలో రాధమ్మ, వినయ్, అబ్దుల్లా, కిరణ్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విటోభ రావు, రామన్న, బసవరాజు, శివశంకర్, సుల్తానా, ఉమా మహేశ్వరి, పుష్పలత, హైమావతి, సంధ్యారాణి, ప్రసన్న కుమారి, నాయక్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి'

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని

మండలంలోని సంతేకుడ్లూరు ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు మద్యం సేవించి విద్యార్థులపై దాడి చేస్తున్నారని, ఆయనను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. మంగళవారం ఆదోనికొచ్చిన డిఇఒ శామ్యూల్ పాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడారు. మద్యం సేవించి విధులకు హాజరవుతూ విద్యార్థులపై దాడి చేస్తూ ఇబ్బందికి గురి చేస్తున్నారని తెలిపారు. గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, స్పందించాలని కోరారు. అలాగే పట్టణ శివారులో ఉన్న ఎస్సీ బాలుర కళాశాల విద్యార్థుల వసతి గృహాన్ని వేరే భవనంలో మార్చాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎస్సీ సోషల్ వెల్ఫేర్ జెడి రంగ లక్ష్మి దేవికి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు శశిధర్, నాగరాజు, రాజు, గణేష్, యశ్వంత్, రవితేజ, దేవరాజ్ ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు భేష్

- సర్పంచి గోవిందరాజులు, ఎంపిడిఒ అల్లా బకాష్, ఇఒఆర్‌డి బాలన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని సర్పంచి దాసరి గోవిందరాజులు, ఎంపిడిఒ అల్లా బకాష్, ఇఒఆర్‌డి బాలన్న, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. మంగళవారం 'హమారా సౌచాలయ.. హమారా సమాన్'లో భాగంగా ప్రపంచ మురుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా సర్పంచి గోవిందరాజులు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో సర్పంచి, మండల అధికారుల చేతులమీదుగా పారిశుధ్య కార్మికులకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే.. పారిశుధ్య కార్మికుల సేవలే కారణమని, సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి ఒక గుర్తింపు తెచ్చిందని తెలిపారు. గ్రామ వీధుల్లో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఎంతోమంది పారిశుధ్య కార్మికులు తక్కువ వేతనంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఒడిఎఫ్ కూడా బాగా చేసిన వారిని సన్మానించారు. అనంతరం ఇంటి దగ్గరనే మురుగుదొడ్లు ఉండాలని, బహిరంగ మలవిసర్జన మంచిది కాదని స్థానిక బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రమీల, సుధీర్, నరసింహులు, జయరాం నాయక్, హౌసింగ్ అధికారులు కుమార్, భవ్య, డిజిటల్ అసిస్టెంట్ పవన్‌కుమార్, పెద్దన్న పాల్గొన్నారు.

చిప్పగిరిలో కార్మికులను సన్మానిస్తున్న సర్పంచి, అధికారులు

దేవనకొండ : బహిరంగ మలవిసర్జన చేయకుండా ప్రతి కుటుంబమూ మురుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపిడిఒ గౌరీదేవి, ఇఒఆర్‌డి సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ మండల ఇంజినీర్ మురళీమోహన్, మండల స్వచ్ఛభారత కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రపంచ మురుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా దేవనకొండలో ప్రధాన రహదారుల గుండా పంచాయతీ పారిశుధ్య కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులకు శాలువా, పూలమాల వేసి సన్మానించారు.

దేవనకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: ADONI.
I.P. No. 1/2013.
Between:
1. A.E. Venkateswarlu,
2. A.E. Divyarani. ...Petitioners.
AND
1) Bharath Kumar V. Shah, and others.
...Respondents.
GENERAL NOTICE.

Whereas the above named Petitioners have filed the above I.P. against the Respondents in this Hon'ble Court to declare the Petitioners as Insolvents and allow the above petition accordingly. The above case is posted to 24-01-2025, calling upon the objections from the other Respondents, if any, in respect of the property shown in the schedule hereunder. Therefore you are hereby informed to appear before this Hon'ble Court in- person or through a Pleader on 24-01-2025 at 10.30 a.m., failing which the matter will be heard and decided in your absence.

SCHEDULE.
1.RCC Building bearing Door No. 4/262, situate in the Regn. Dist. of Kurnool, Sub-Regn. Dist. of Yemmiganur in Yemmiganur Municipality.
Boundaries :
East: Public Road,
West: Basavana Temple,
North: House of B.S. Yellaiah,
South: House of N. Hampaiah.
Measurements:
Total Area: 47 X 15 705 Sq. Feet.
2. Plot situate in the Regn. Dist. of Kurnool, Sub-Regn. Dist. of Yemmiganur, in Yemmiganur Municipality, bearing Plot Nos. 4, 5, 6, 7, 8, 29, 30, 31, 36, 37 and 38. Total Extent: 19 Cents.
3. Lorry bearing Regn. No. A.P. 21-Y 1601.
By Order of the Court
Place: ADONI,
Date: 14-11-2024.
K.Md. Mazharul Huq,
Advocate for the Petitioners,
Adoni.